## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. ప్రజా ఉద్యమం

**- ప్రజా ఉద్యమ పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**బనగానపల్లె, నవంబరు 9,ప్రభావార్త:**
ఈనెల 12న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టనున్న ప్రజా ఉద్యమం పోస్టర్‌ను ఆదివారం బనగానపల్లెలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రవైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోయే ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని మీ పిల్లల భవిష్యత్తు కోసం పార్టీలకతీతంగా అందరు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్



కాటసాని తిరుపాల్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, సన్నల జనార్ధన్‌రెడ్డి, బివి నాగార్జునరెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, అబ్దుల్ ఫైజ్, చిట్టెపల్లె ప్రసాద్‌రెడ్డి, యర్రగుడి రామసుబ్బారెడ్డి, పాతపాడు గడ్డం వెంకటేశ్వర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కలాం, కటికవాని కుంట మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ముఖ్యమంత్రిచే.. వర్చువల్ ప్రారంభోత్సవాలు..!

**: నవంబర్ 11న కార్యక్రమం ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ..**

**: ఏపీఐఐసీ, ఎయిర్‌పోర్ట్, టూరిజం శాఖలతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ..**

**: లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా మాట్లాడే ఏర్పాట్లు చేయాలి**

**కర్నూలు, నవంబర్ 09, ప్రభాతవార్త :**
ఈ నెల 11వ తేదీన జిల్లాలో పలు ప్రాజెక్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, పరిశ్రమల శాఖ అధికారి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్, టూరిజం శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్చువల్ కార్యక్రమాల్లో ఏపీఐఐసీ, ఎయిర్‌పోర్ట్, టూరిజం శాఖలకు సంబంధించిన ప్రాజెక్టులు ఉన్నాయని, అన్ని ప్రదేశాల్లో సమగ్రమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి లబ్ధిదారులు మరియు స్టేక్ హోల్డర్స్‌తో నేరుగా మాట్లాడనున్నందున ఇందుకు అవసరమైన సాంకేతిక, ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. శిలాఫలకాలు, ఇంటర్నెట్ కనెక్షన్, ఎల్‌ఈడి స్క్రీన్స్, లైవ్ స్ట్రీమింగ్ వంటి ఏర్పాట్లను సక్రమంగా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే, కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీవోలు ఈ కార్యక్రమాలు సజావుగా జరిగేలా సమన్వయం చేసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రతి స్థలంలో లబ్ధిదారులు, సంబంధితులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు కూడా పాల్గొననున్నారని కలెక్టర్ తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆర్టీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, ఆదోని ఆర్డీవో అజయ్ కుమార్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, ఏపీఐఐసీ జెడ్ఎం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద..ప్లానింగే..!

- అంతస్తుల్లో అ(ధన)పు మడత
- పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు
- సహకరిస్తున్న అధికారులు
- చూసీచూడనట్టు వదిలేసి.. ఇష్టారాజ్యంగా నొక్కుడు
- జేబు నింపుకుంటున్న ప్లానింగ్
- వేల సంఖ్యలో భవనాలు
- ప్రభుత్వ ఆదాయానికి.. గండి
- వరంగా మారిన బీపీఎస్

**నిర్మాణాలు అధికారుల కళ్లకు కనిపిం చవు. కాసులు వారి కళ్లకు గంతలు కట్టేస్తాయి. వాణిజ్య భవనాలు, సముదాయాల విషయంలో కిక్కురుమనడం లేదు.అందుకే మూడు నిర్మా ణాలు ఆరు కాసులు అనే చందంగా సాగి పోతున్నాయి. అక్రమంగా నిర్మించిన అదనపు అంతస్తుల భవనాలకు బీపీఎస్ వరంగా మారింది. అదనపు అంతస్తుల క్రమబద్ధీకరణపై యజమానుల్లో ఆనందం వ్యక్తమవుతుండగా.. అధికారులు మాత్రం అదనంగా అవకాశాన్ని అందిపుచ్చుకొనే ప్లానింగ్ చేశారు. ఈ అంతస్తుల మడతపై వార్త.. ప్రత్యేక కథనం.**





**కర్నూలు నవంబర్ 09, ప్రభాతవార్త ప్రతినిధి :**
:అక్రమ నగర, పుర పరిధిలో ఎన్నో..? జిల్లాలో పరిధిలోని నగర, పుర సంఘాలు ఉన్నాయి. వీటిలో కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉంది. గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు పెద్దగా ఉండవు కానీ నగర పంచాయతీలు, నగర పాలక సంఘాలు, మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో అయితే మరీ ఎక్కువ సంఖ్యలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటారు. జిల్లాలో గ్రామాలను మినహాయిస్తే కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని పరిధిలో లక్షలకు పైగా భవనాలు ఉండగా వాటిలో 50 శాతం వాణిజ్య భవనాలు /అపార్టుమెంట్లు ఉంటాయి. వీటిలో చాలా వరకూ అక్రమ నిర్మాణాలు ఉన్నట్టు సమాచారం. మూడేళ్ల కిందట అక్రమ అంతస్తుల విషయం లో నోటీసులు జారీ చేశారు. తర్వాత వందల కొలదీ నిర్మాణాలు జరిగాయి. వాటికి నోటీసులు ఇస్తున్నామని అధికారులు చెప్పడమే గానీ ఒరిగింది ఏమిటనేది టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎప్పుడూ పెద్ద ప్రశ్నే. ఉదాహరణకు ఎమ్మిగనూరు పురపాలక సంస్థ పరిధిలో మూ దేళ్ల కిందట అక్రమ నిర్మాణాలకు నోటీ సులు ఇచ్చారు. అంతకు పదింతలు ఆక్రమ అంతస్తులు ఉంటాయనే విషయం బహిరంగ రహస్యం. ఆ నోటీసుల్లో కూడా ఎక్కువగా చిన్న వాళ్లే ఉన్నారు. నోటీసుల సంగతి ఏమైందో ఇప్పటికీ తెలియదు. ఆరోపణలు ఉన్న వాళ్లు కొందరు టౌన్ ప్లానింగ్ కి బాధ్యులుగా ఉండడంతో ఖియథా (రాజా) తథా ఉద్యోగి అనే చందంగా పరిస్థితి తయారైంది. ప్రభుత్వం క్రమబద్ధీకరణ నిర్ణయంతో వీళ్లంతా దాదాపుగా ఎగిరి గంతేసినంత పని చేశారు. అధికారులు మాత్రం యథావిధిగా కాసుల వేట ఖిప్లానింగ్ఖి చేసేశారంటా. అసలు జిల్లా పరిధిలో ఎన్ని భవనాల్లో అక్రమంగా అంతస్తులు నిర్మించారో.? కూడా లెక్క పక్కాగా లేకపోవడం గమనార్హం. అక్రమాలకు తెరతీశారు..! స్థానిక సంస్థల నుంచి అనుమతులు తీసుకున్న వాటికంటే అదనంగా చేపట్టిన అంతస్తుల (నిర్మా ణాలు)ను బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) కింద క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఇదే అదనుగా ఇప్పటికే నిర్మిస్తున్న భవనాల్లో అక్రమంగా నిర్మాణాలకు తెరతీశారు. అధికారులకు కాస్త ఎక్కువగా చేయి తడి పితే..

• వివరాలు 2లో

## బంగారు రథంపై .. స్వామిఅమ్మవార్లకు విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు9, ప్రభాతవార్త**
శ్రీగిరి క్షేత్రంలో అరుద్రా నక్షత్రాన్ని పురస్కరించు కోని ఆదివారంనాడు బంగారు రథంపై శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపారు.కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ,అన్నాభిషేకం, విశేష పూజలు చేసారు.అనంతరం స్వర్ణరథంపై కొలువై ఉన్న శ్రీస్వామి అమ్మవార్లకు పూజాదికాలు నిర్వహించారు. ఈ పూజాదికాలకు ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్నికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమములో పలు కళా బృందాలు కోలాటం,తాళం భజన,డోలు వాయిధ్యం మొదలైన కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చక స్వాములు, వేదపండితులు,పలువురు శాఖాధిపతులు,తదితరులు పాల్గొన్నారు.

# దీపం.. పరమ పవిత్రం..!

- దీపారాధన..దేదీప్యమానం..
- లక్ష్మిదేవి అంశ దీపం..కార్తీకంలో బహు విశేషం..
- దీపాలలో విశిష్టత..

**కోసిగి, నవంబరు 9, ప్రభాతవార్త**
అజ్ఞాన చీకట్లను తొలగించి జ్ఞానాన్ని ప్రసరించేది 'దీపం'.. ఆగమ శాస్త్రాలలో దీపానికి ప్రత్యేక స్థానం ఉంది.. పవిత్రకు మారు పేరు దీపం.. చీకట్లను పారద్రోలేది దీపం.. వెలుగుకు ప్రతిరూపం దీపం.. ఇంత ప్రాధాన్యత కలిగిన కార్తీక మాస దీపానికి పరమ పవిత్రమైన స్థానం ఉంది.. అయితే దీపాల రకాలను తెలియజేస్తూ ఆగమ శాస్త్రం దీపాల యొక్క గొప్పతనాన్ని తెలియపరుస్తోంది.. దీపాలు పలు రకాలు..వాటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుందాం..



**చిత్రదీపం:** రంగు రంగుల పొడులతో ముగ్గులు పెట్టి ఆ ముగ్గు మీద పెట్టే దీపం చిత్రదీపం..

**మాలా దీపం:** అంతస్థులుగా ఉండే దీపపు పళ్లేలో వెలిగించే దీపాలు..

**ఆకాశ దీపం:** పితృ దేవతలకు దారి చూపే దీపం ఆకాశదీపం.. గృహానికి వెలుపల ఎత్తుగా లేక మిద్దే మీద ఎత్తుగా పెట్టే దీపాలు, దీపాలను ఇలా వెలిగించి పెడితే భయాలు తొలగిపోతాయని అంటారు..

**జల దీపం:** నదులలో దీపాలను వెలిగించి వదలడం జలదీపం అంటారు..

**పడవ దీపం:** నదీ తీరాలలో అరటి దొపలలో దీపాలు వెలిగించి నీటిలో వదులుతారు..పడవలా వెళ్లే ఈ దీపమే నౌకా దీపం, పడవ దీపం అంటారు..

**సర్వ దీపం:** గృహంలో వరుసగా వెలిటించే దీపాలు సర్వ దీపం..

**మోక్ష దీపం:** పితృ దేవతలు సద్గతులు పొందాలని ఆలయ గోపురం మీద వెలిగించే దీపం..

**సర్వాలయ దీపం:** కార్తీక పౌర్ణమి రోజున సాయంకాలంన శివాలయాల ముందు వెలిగించే దీపాలు..

**చొక్కపనై దీపం:** కార్తీక మాసంలో పౌర్ణమి నాడు శివాలయాలకి ముందున తాటాకులతో పెద్ద గూడగా అల్లి దానికి పూజ చేసి, దీపారాధన చేసి కర్పూరజ్యోతిని దానిలో వెలిగిస్తారు..

**అఖండ దీపం:** కొండ శిఖరాలన పెద్ద దీపంగా వెలిగించేది అఖండ దీపం.. తిరువణ్ణామలై, తిరుక్కళుకున్రమ్, పళని, తిరుప్పర ఆలయాలలో ఈ అఖండ దీపం దర్శిస్తాం..

**లక్ష దీపం:** ఒక లక్ష దీపాలతో ఆలయమంతటా అలంకరించడం లక్ష దీపం.. ఆలయాలల్లో అలంకరించడాన్ని లక్ష దీపం అంటారు..

**పిండితో చేసే దీపాలు:** అమ్మవారి ఆలయాలలో మొక్కుకున్న ప్రకారం పిండితో దీపాలు వెలిగించేవి పిండి దీపాలు.. కార్తీక మాసంలో ప్రతి గృహంలోనూ, పిండి దీపాలు వెలిగించి పూజిస్తారు.. కంచి కచ్చేశ్వరాలయంలో, కార్తీక మాసంలోని ఆదివారాలలో పిండి దీపం శిరస్సున ధరించి ఆలయానికి ప్రదక్షిణలు చేసే ఆచారం ఉంది..

**వృక్ష దీపం:** ఒక వృక్షం వలె ఉండే అంతస్తుల గత కొమ్మలా వలె ఉండు ఆలయ స్థంబాలలో దీపాలు వెలిగిస్తారు.. సాధారణంగా కేరళ దేవాలయాలలో ఈ వృక్ష దీపాలు అధికంగా ఉంటాయి.. చిదంబరం, తిరువణ్ణామలై, ఆలయాలలో కూడా ఈ వృక్ష దీపాలను చూడవచ్చు..

## క్రిష్ణనది తీరంలో.. మహాద్భుతం..!

**: చుట్టు క్రిష్ణమ్మ నీళ్ళు, మధ్యలో గ్రామాలు**
**: రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులో అరుదైన ప్రదేశం**
**: పర్యాటక రంగం అభివృద్ధి చెందుతే ప్రభుత్వానికి ఎంతో ఆదాయం**



**ఆత్మకూరు, నవంబర్09, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగం అభివృద్ధి చేసి ప్రపంచ దేశాలతో పోటీ పడే విదంగా నల్లమలలో అరుదైన ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులను కేటాయించ నుంది. తెలంగాణ రాష్ట్రాని తలపించే విదంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని పర్యాటక రంగానికి పెద్దపీఠ వేసే విదంగా కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకెళ్తొంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఆంధ్ర రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దుల మధ్యలో క్రిష్ణనది తీరంలో పర్యటక రంగాని అభివృద్ధి చేస్తే సప్తనదుల సంగమేశ్వరం, చదువుల తల్లి సరస్వతి పుణ్యక్షేత్రం కొలనుభారతి దేవి, క్రిష్ణనది తీరంలో రెండు రాష్ట్రాలకు రాకపోకలు జరిపేందుకు ప్రత్యేక బోటింగ్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి పెద్దఎత్తున్న పర్యాటకం అభివృద్ధి చెందుతుందని పలువురు పర్యాటకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దులో కృష్ణనది తీరంలో బోటింగ్, కాటేజిలు నల్లమలలో దాగిన ఉన్న ఎన్నో అందాలు పర్యాటక రంగంతోనే అభివృద్ధి చెందనున్నాయి. ఈ పర్యాటక రంగాని క్రిష్ణతీరంలో హాబ్‌గా చేస్తే పర్యటక రంగం ఎంతో అభివృద్ధి చెంది ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విదంగా మెరుగు పడుతుంది.



వీటితో పాటు చుట్టు నీళ్ళు, మద్యలో దీవులను తలపించే విదంగా క్రిష్ణ తీరంలో జానాల గూడెం, బలపాల తిప్ప, గ్రామాలతో పాటు చీమలతిప్ప, అరుదైన ప్రదేశాలుగా పర్యాటక రంగాని ఎంతో కనువిందు చేస్తున్నాయి. పొరుగు రాష్ట్రంలోని తెలంగాన సోమశీల ప్రాంతంలో ప్రత్యేక కాటేజి ఏర్పాటు చేయడంతో ఆ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంతుంది. ఈ తరహాలో ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ ప్రాంతాని అంతా పర్యటక రంగంగా అభివృద్ధి చేస్తే ప్రభుత్వానికి ఎంతో ఆదాయ వనరులు సమకూర్చుకోవచ్చని పలువురు పర్యాటకులు కోరుతున్నారు.



## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం



**ఆలూరు, నవంబరు 9, ప్రభాతవార్త:**
పేదలకు మెడిషన్ విద్యను అందకుండ పెట్టుబడిదారులకు దారదత్తం చేసేందుకు కుట్ర చేస్తున్న కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకుంటామని ఆలూరు నియోజకవర్గం ఎమ్మేల్యే బూసినే విరుపాక్షి అన్నారు. ఆదివారం స్తానిక ప్రభుత్వ వసతి గృహంలో వైసిపి అధ్యక్షుడు మాజీ సి.ఎం. జగన్‌మోహాన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 12వ తేదీన ఆలూరులో జరిగే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టే ఉద్యమం ర్యాలీ పోస్టర్లను ఎమ్మేల్యే విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు నియోజకవవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లు, జడ్పీటిసిలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ కమిటీలు అందరు అలాగే విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున, కో..కన్వీనర్ వీరేష్, జిల్లా నాయకులు అరికెర వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి భాస్కర్‌నాయుడు, కిషోర్, కొట్టాలరాజు,సోమురాజు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాత్మికతతో.. కిక్కిరిసిన.. శ్రీశైలక్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు9, ప్రబాతవార్త**
అష్టధశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లంగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని పోటేత్తిపోయాయి.కార్తికమాసం కావడం తో భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జనసందో హంతో నిండుకుంది.భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు.ఈక్రమంలోనే శ్రీశైలం రహాదారులన్ని వాహానాలతో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.క్యూలైన్లు వద్ద వేచి ఉండే భక్తులకు వేకవజాము నుండి వేడి పాలు,అల్పాహరం,భక్తులకు శివసేవకులు అందజేసారు. ఆలయ గంగధర మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యాలో కార్తిక దీపాలను వెలిగిస్తున్నారు.ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది.ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శన బాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.











## క్రిష్ణానది తీరంలో.. 50ఏళ్ళుగా భూమి సాగు కోసం.. ఎదురుచూపులు..!?

**: సర్వం కోల్పోయిన నీటి ముంపు కుటుంబాలకు భరోసా ఎక్కడా**
**: ప్రభుత్వాలు మారుతున్న తీరంలో నివశించే గ్రామాల ప్రజలు బ్రతుకులు మారేది ఎప్పుడు**

**ఆత్మకూరు, నవంబర్09, ప్రభాతవార్త:**
దాదాపు 50 సంవత్సరాల క్రితం క్రిష్ణనది తీరంలో నివశించే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఒక్కసారిగా ప్రాజెక్టు పేరుతో నీటి ముంపులో మునిగిన గ్రామాలను గుర్తు చేసుకుంటూ..

• వివరాలు 2లో



# చిప్పగిరి చర్చిలో ట్రైనీ కలెక్టర్లు గ్రామంలో సమస్యలపై ఆరా..!



**చిప్పగిరి, నవంబర్ 09, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరి సీయోను ప్రార్ధన మందిరంలో ఆదివారం ట్రైనీ కలెక్టర్లు పర్యటించి సమస్యల పై ఆరా తీశారు. త్రాగునీరు, రోడ్లు, విద్య, వైద్యం, అంశాలు చర్చించి తెలుసుకున్నారు. ఏ సమస్య ఏ డిపార్ట్మెంట్ కింద వస్తుందని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. చిప్పగిరి ఎస్సీ కాలనీలో మురికికుంట ఉండి దుర్వాసన వెదజల్లుతోందని మురికి కుంటలో నీళ్ల బయటికి పంపే విధంగా చర్యలు తీసుకోండని కాలనీవాసులు ట్రైనీ కలెక్టర్లను కోరారు. దీంతో స్పందించిన కలెక్టర్లు గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులను పిలిపించి సమస్య అడిగి తెలుసుకున్నారు. నిధుల కొరత ఉందని ప్రభుత్వం నుండి నిధులు వచ్చిన వెంటనే ఎండాకాలంలో కుంటలో నీళ్లు ఉండవు కనుక డ్రైనేజీ ఏర్పాటు చేయించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ వివరణ ఇచ్చాడు. అలాగే త్రాగునీరు సమస్య వేసవిలో ఎలా ఉంటుందని అడగగా కొంతవరకు నీటి సమస్య ఉందని తెలియజేశారు. 108, 104, సేవలు అందుతున్నాయా లేదా, ఆరోగ్యశ్రీ వర్తిస్తుందా లేదా అని తెలుసుకొని హెల్త్ కార్డులు ప్రతి ఒక్కరు ఉపయోగించుకునే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికి వైద్యమందే విధంగా కృషి చేస్తామని కలెక్టర్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ సేవలు డాక్టర్లు సరిగా చూస్తున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయని తెలియజేశారు. అదేవిధంగా రెవెన్యూ సేవలు, గ్రామ పంచాయతీలో అధికారుల పనితీరు అడగగా పర్వాలేదని కాలనీవాసులు జవాబు ఇచ్చారు. అనంతరం ఎస్సీ కాలనీలో పర్యటించి స్వయాన సమస్యలను తెలుసుకొని వాటిని నోట్ చేసుకొని వాటి పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తామని ఇంకా ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ట్రైన్ ని కలెక్టర్లు గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండలం అస్పిరేషన్ కోఆర్డినేటర్ నరసింహ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, వీఆర్వోలు పెద్దన్న, గోవిందప్ప, గ్రామ సేవకులు తదితరులు ఉన్నారు.

# నంద్యాల ఐఎంఎం అకడిమిక్ విభాగగం నూతన కార్యవర్గం ఏర్పాటు

**నంద్యాల, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :**





ఇండియన్ మెడికల్ అసోసియేన్ నంద్యాల శాఖకు అనుభంధంగా ఉన్న అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ నంద్యాల శాఖకు నూతన కార్యదర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా డాక్టర్. మల్లేశ్వరి, కార్యదర్శిగా డాక్టర్.జి.లలితకుమారి, కోశాధికారిగా డాక్టర్.శశికిరణ్. ఉపాధ్యాక్షు లుగా డాక్టర్.హిందూమతి, డాక్టర్.భారతి, సంయుక్త కార్యదర్శిలుగా డాక్టర్.గెలివి సిద్దార్థ, డాక్టర్.మణిదీప్,కార్యవర్గ సభ్యులుగా డా.ధుర్గప్రసాద్, డా.పాండురంగా రావు. డా.ఎం.శ్రీనువాసులు, డా.నాగరాజరెడ్డి, డా..మమాబూబ్, డా.రాజ శేఖర్‌రెడ్డి, ఎన్నుకోబడ్డారు. ఈ విభాగనికి నంద్యాల ఐఎంఎకు కో-ఆర్డీనేటర్‌గా డా.సుసుమ వ్యవహారిస్తారు.. నూతన అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ నంద్యాల శాఖ కార్యావర్గానికి ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.రవికృష్ణ. నంద్యాల ఐఎంఏఅధ్యక్షులు మధుసూదన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు డా.విజయబాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డా.మధుసూధన్‌రెడ్డి, డా. అనిల్‌కుమార్, డా.లక్ష్మిసౌజన్య, డా.. వసుధ, డా.హారిత అభినంధనలు తెలిపారు. నూతన అధ్యక్ష కార్యదర్శిలు మాట్లాడుతు వైద్యులకు నిరంతరం వైద్య విద్యా కార్యక్రమాలు నిర్వహించి వివిధ స్పెషాలిటీ విభాగాలలో వస్తున్న అధునిక వైద్య విధానాలు నూతన పరికరాలపై అవగాహాన సదస్సు లు నిర్వహిస్తామని, తద్వారా వైద్యులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అంధించడానికి దోహదపడుతాయన్నారు..

# పోలీసుల కార్డెన్ సెర్చ్

**మహానంది, నవంబరు 9, ప్రభాతవార్త :**



మహానంది మండలం బొల్లవరం గ్రామంలో మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి కార్డెన్ సెర్చ్ ఆదివారం నిర్వహించారు. పలు అనుమానిత ఇళ్ళల్లో, హోటల్స్‌లో తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామస్థులకు కొన్ని సూచనలు చేశారు. రాబోయే ఎన్నికలు దృష్టిలోవుంచుకొని అల్లర్లకు, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు గ్రామాల్లో సోదరభావంతో మెలగాలని సూచించారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే తమదృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తమ వద్ద పరిష్కారం కాని వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. మోటార్‌సైకిల్ నడిపేటప్పుడు హేల్మెంట్ ధరించాలని అదే ప్రాణాలకు శ్రీరామరక్ష అని ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, విద్యాసాగర్, పోలీసులు వీరయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు చైతన్యవంతులు కావాలి



**ఆదోనిలీగల్, నవంబరు09, ప్రభాతవార్త;** మహిళలు చైతన్యవంతులు అయినప్పుడే అభివృద్ధి సాధ్యమని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, రెండవ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ పేర్కొన్నారు. జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర రుయలో ఆదివారం పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో బృహత్తర న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. మహిళలు, తల్లిదండ్రులకు సూచన కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జడ్జి పి.జె.సుధ మాట్లాడుతూ మహిళ హక్కులు, వృద్ధుల సంరక్షణ చట్టాలపై దృష్టి సారించాలన్నారు. మహిళలు మనోధైర్యం కోల్పోకుండా చైతన్యవంతంగా ముందుకు సాగి మంచి జీవితాన్ని గడపాలన్నారు. పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్ (లింగ నిర్ధారణ), గృహ హింస చట్టం, వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పోషించని సంతానంపై చర్యలు తీసుకునే చట్టం గురించి వివరించారు. ఒంటరి మహిళల కోసం జిల్లా కేంద్రంలో ఆశ్రయ కేంద్రాలు ఉన్నాయని, ఉపాధి లభించేంతవరకు వారు అక్కడ ఆశ్రయం పొందవచ్చన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను బాగా చదివించాలన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అర్చన మాట్లాడుతూ మండల న్యాయసేవా సంస్థ ద్వారా అర్హులైన వారందరికీ ఉచిత న్యాయసేవలు, సాయం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుభాష్ మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు బాధితులు ఎవరో తెలియని సందర్భాల్లో కూడా ప్రభుత్వం నుంచి నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, తాలూకా సీఐ నల్లప్ప, బార్ ప్రెసిడెంట్ శ్రీరాములు, వన్టౌన్ ఎస్ఐ సమీర్‌బాషా, త్రీటౌన్ ఎస్ఐ రామస్వామి, న్యాయవాదులు లోకేష్‌కుమార్, నవీన్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నళిని పాల్గొన్నారు.

# భవ్య హెల్త్ సర్వీస్ 104 ఉద్యోగుల సెలవులపై అన్యాయ

**ఎమ్మిగనూరు రూరల్, నవంబర్ 09, ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తు ప్రజా సంజీవనిగా పేరుతెచుకున్న 104 వాహనాల్లో పని చేస్తున్న సిబ్బంది సమస్యల వలలో చిక్కుకొని ఉన్నారనీ సీఐటీయూ నాయకులు ఆరోపించారు.ఎమ్మిగనూరు సిఐటియు కార్యలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి రాముడు, జిల్లా కార్యదర్శి పెద్దయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్లు మాట్లాడుతూ చాలి చాలని వేతనాలుతో ఉద్యోగాలు చేస్తున్నారని అరబిందో నుండి రావాల్సిన బకాయిలు అనగా గ్రాట్యువిటీ ఎర్న్ లీవ్ లు డబ్బులు విషయంలో అన్యాయం జరిగిందిని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి అరబిందో నుండి రావాల్సిన బకాయిలు తక్షణమే ఇప్పించాలి అదేవిధంగా ప్రస్తుత యాజమాన్యం అయిన భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం కూడా ఉద్యోగుల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోకుండా ఉద్యోగుల మీద తీవ్రమైన ఒత్తిడి పెట్టి పనిచేయిస్తూనారు.ఇప్పటివరకు నియామక పత్రాలు కానీ పే స్లిప్స్ కూడా ఇప్పటి వరకు ఉద్యోగులకు అందచేయలేదు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ అధికారులు యాజమాన్యం యూనియన్ ప్రతినిధులు తో మీటింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1.పూర్తి స్థాయిలో ఉద్యోగ నియమకాలు చేపట్టి బఫర్ సిబ్బంది ని ఆర్.ఎఫ్. పి నిబంధనలు ప్రకారం నియమించి ఉద్యోగుల మీద అదనపు భారం తగ్గించాలి. 2.104 లో ఫార్మాసిస్ట్ ని నియమించాలి అప్పటివరకు డి. ఈ ఓ లకు డ్రగ్స్ నిర్వహణ బాధ్యతల ను2డి తప్పించాలి. 3.2020 తరువాత జాయిన్ అయినా వారికి ఎవరికి జీతాల పెంపు లేనందున గత ఐదున్నర సంవత్సరాలు గా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి కావున అందరికీ ప్రస్తుత అవుట్ సోర్సింగ్ బీవీ 7 ప్రకారం వేతనాలు ఇవ్వాలి. 5 సంవత్సరాలనుండి సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్ లకు స్లాబ్ అమలు చెయ్యాలి. 4.డి.ఈ.ఓ లకు ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ జీవో ప్రకారం రూ 18500 జీతం ఇవ్వాలి. 5.ఉద్యోగులకు క్యాజువల్ లీవ్ లు అమలు చెయ్యాలి. 6.పి.యఫ్. ఇ యస్. ఐ లో విధించిన కోతలు సరిచేసి యాజమాన్యం వాటా యాజమాన్యం చెల్లించాలి. 7.నిశీ పూర్తి స్థాయిలో అమలు చేసి అమలు నోచుకోని ఉద్యోగులకు హెల్త్ కార్డు లు ఇప్పించాలి. 8.డి.ఈ.ఓ ఎతర పనులు డి.ఈ.ఓ లకు అప్పగించకూడదు. వాటర్ క్లోరిన్, డ్రగ్ రికార్డులు నిర్వహణ లాంటి పనులు అప్పగించకూడదు. 9.వెహికిల్ కి ఇన్సూరెన్స్, ఫిటినెస్ లు వెంటనే చేయించాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు

**: నంద్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున గుప్తా**

**నంద్యాల, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధిః**



రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ డిజిపి శ్రీహరిష్‌కుమార్ గుప్తా, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ అదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ సూచనలతో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున గుప్తా ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసలుపట్టణ కేంద్రంలో మైనర్‌లు వాహనాలు నడపడంపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఈసదర్భంగా 26 మంది మైనర్లు చట్టవిరుద్ధంగా టూవీలర్ వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున రూ.1,30,000 జరిమానా విధించడంతో పాటు వారిని తల్లిదండ్రులను సంక్షరక్షకులకు స్టేషన్ వద్దకు పిలిపించి రహదారి భద్రత మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, బాధ్యతగల పర్యవేక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. అదనంగా మైనర్లకు ట్రాఫిక్ నియమాలు, సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈస్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిరంతరం జరుగుతుంటాయన్నారు. ప్రజలు తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబందనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవడమే అన్నారు.

# ప్రధానరహదారిపై ఏర్పడ్డ గుంతలను మూయించిన తెదేపా నాయకులు



**వెల్దుర్తి, నవంబరు 9, ప్రభాతవార్త:** వెల్దుర్తి పట్టణంలోని ప్రధానరహదారిపై ఇటీవల కురిసిన వర్షాలకు ఏర్పడ్డ గుంతలతో ప్రజలు,ప్రయాణికులు,పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతుండడం గమనించిన మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి స్పందించారు. వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ నుంచి డోన్ రైల్వేగేటు వరకు ఏర్పడ్డ గుంతలను ఆదివారం వారు నడుచుకుంటూ గమనించి గ్రావెల్ వేయించి ఆ గుంతలను తమ స్వంత ఖర్చుతో దగ్గరుండి మూయించారు.తెదేపా నాయకులు చిన్నగోపాల్‌గౌడ్, ఎర్రబజారు, రామచంద్రుడు, నరేష్, రాఘవేంద్రగౌడ్, సతీష్, కిరణ్,బాబురావు,చిట్టిబాబు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఒక్కచోట...



**మంత్రాలయం, నవంబరు09, ప్రభాతవార్త;** విద్యానగర్‌లోని ఎస్ఎంకేవీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 1991-92 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారంనాడు ఉత్సాహభరితంగా జరిగింది. మూడు దశాబ్దాల తరువాత తమ గురువులను, స్నేహితులను, పాఠశాల ప్రాంగణాన్ని మళ్లీ చూడడానికి పూర్వ విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి వచ్చారు. ఒక్కక్షణం కాలం వెనక్కి వెళ్లినట్లు అందరి ముఖాల్లో బాల్యానందం మెరిసింది. కార్యక్రమానికి ఎస్.ఎం.లక్ష్మిరెడ్డి అధ్యక్షత వహించగా పూర్వ ఉపాధ్యాయులు ఎస్.ఎం.సాదుల సత్యనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, అలాగే ఎస్.యం.శ్రీధర్‌రెడ్డి, భారతమ్మ, గోపాలరెడ్డి, నాగేశ్వరి, ఎన్.టి.ఈరన్న, దుంపాల వీరేష్, ప్రస్తుత సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి దశ అనుభవాలను, గురువుల పట్ల ఉన్న కృతజ్ఞతను స్మరించుకున్నారు. పాఠశాల మాకు విద్యనే కాదు, విలువలను కూడా నేర్పింది, అదే మన జీవిత విజయానికి మూలాధారం అని పూర్వ విద్యార్థులు భావోద్వేగంతో పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి పట్ల తమవంతు బాధ్యతగా సైన్స్ ల్యాబ్ పరికరాలు, సోషియల్ సంబంధించిన వస్తువులను పాఠశాలకు అందజేశారు. పూర్వ ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం చివరగా అందరూ కలిసి పాఠశాల భవిష్యత్ అభివృద్ధికి ఏకమవ్వాలని సంకల్పబద్ధులయ్యారు. ఆనందం, ఆత్మీయత,స్మృతులు, సేవ అనే ఈ నాలుగు విలువలతో సమ్మేళనం విజయవంతంగా ముగిసింది.

# చిన్నవిషయాలకు గొడవలు పడటం మానుకోవాలి



**పగిడ్యాల, నవంబరు 9, ప్రభాతవార్త :** చిన్న విషయాలకు గొడవలు పడటం మానుకోవాలనీ ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాలమేరకు ఆదివారం పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో ముచ్చుమర్రి ఎస్ఐ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ లో భాగంగా అనుమానితుల ఇళ్లల్లో సోదాలు చేశారు. ద్విచక్ర వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వాహనం దారులకు జరిమానా విధించారు. అనంతరం గ్రామస్తులతో సభను ఏర్పాటు చేశారు. ఎస్ఐ నరేంద్ర మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవలు పడటం అంత మంచిదికాదనీ, గొడవలు పడటం వల్ల మనస్పర్ధలు ఏర్పడు తాయన్నారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయనీ, కావున ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా అన్నిధ్రువపత్రాలతో పాటు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకుని ద్విచక్రవాహనం నడపాలనీ, లేకుండా నడుపుతున్నవారికి జరిమానా తప్పదన్నారు. ఎస్ఐతోపాటు పోలీస్ సిబ్బంది గ్రామపెద్దలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణపై వైకాపా ప్రజా ఉద్యమం ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళ



**డోన్, నవంబర్ 9, పభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు నవంబర్ 12న నిర్వహించబోయే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమంకు సంబంధించి పోస్టర్‌ను శనివారం డోన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డోన్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, బేతంచర్ల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, పట్టణాధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, మండల అధ్యక్షుడు సోమేష్ యాదవ్, దినేష్ గౌడ్, ఆర్.ఇ. రాజవర్ధన్, ప్యాపిలి నాయకుడు మెట్టు వెంకటేశ్వర రెడ్డి, బేతంచర్ల మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, గూని నాగరాజు, రామచంద్రుడు, అడ్వకేట్ నాగభూషణం రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ, వైఎస్ఆర్ సృష్టించిన వైద్య విద్య హక్కును రక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని, ప్రజా ఉద్యమం ద్వారా టీడీపీ ప్రభుత్వం విధానాలను జనం ముందు ఉంచి నిలదీస్తామని నేతలు స్పష్టం చేశారు

# ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్ లోమంజులా కు గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్



**కర్నూల్ హాస్పిటల్, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఆదివారం విజయవాడలోని సర్ విజ్జి మున్సిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్ నందు ఆరవ మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్ విజయవాడలోని గాంధనగర్ లో స్విమ్మింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో కర్నూల్ సర్వజన వైద్యశాలలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న మంజులా దేవి కి వంద మీటర్లు ఫ్రీ స్టైల్ లో గోల్డ్ మెడల్,50 మీటర్స్ బ్రెస్ట్ స్ట్రోక్ లో గోల్డ్ మెడల్,50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో సిల్వర్ మెడల్, 50 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో సిల్వర్ మెడల్ గెలుచుకోవడం జరిగింది.

# వెల్దుర్తి మండలంలో సబ్సిడీపై కుట్టుమిషన్లు పంపిణీ



**వెల్దుర్తి, నవంబర్ 9, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో ఆదివారం సబ్సిడీపై మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. మండలంలోని వెల్దుర్తి, సిద్దనగట్టు, నర్సాపురం, సర్పరాజపురం, రత్నాపల్లి గ్రామాల్లోని మహిళలకు ఆయా గ్రామాల తెదేపా నాయకులతో కలిసి శ్రీ గిరి గోవర్ధనగిరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ చేతుల మీదుగా మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ ట్రస్టు వ్యవస్థాపకుడు,మాజీ ఎంపిపి మాట్లాడుతూ గ్రామస్వరాజ్యం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఒక కుట్టు మిషన్ ధర రూ.13,200గా ఉందని 50 శాతం సబ్సిడీపై రూ.6,700లకు మహిళలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎవరికైనా కుట్టు మిషన్లు కావాల్సిన వారు తమకు సంప్రదిస్తే వారికి సబ్సిడీపై మిషన్లు అందిస్తామన్నారు. తెదేపా నాయకులు సూదేపల్లి జయరాముడు, సిద్దనగట్టు వెంకటేశ్వర్లు, వడ్డె మల్లికార్జున, వడ్డె వెంకటేశ్వర్లు, ఆర్.శివక్రిష్ణ, రాంగోపాల్ పాల్గొన్నారు.

# అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**దేవనకొండ, నవంబరు09, ప్రభాతవార్త;** అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదరి నరసారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో అధిక వర్షాల వల్ల రైతులు మండలవ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పంటలను నష్టపోయారన్నారు. నష్టపోయిన పంటలను అధికారులు పరిశీలించి నివేదికలు తయారు చేయాలన్నారు. నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నష్టపోయిన రైతుకు ఎకరానికి నష్టపరిహారం రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

# క్రిష్ణానది తీరంలో..50ఏళ్ళుగా భూమి సాగు కోసం.. ఎదురుచూపులు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** అక్కడా నివశించే గ్రామీణ ప్రాంత ప్రజల భూములకు నష్టపరిహారం చెల్లించి ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో వేల ఎకరాల భూములను స్వాదీనం చేసుకోవడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాత క్రిష్ణనది పరివాహక గ్రామీణ ప్రాంతాలలో నీటి ముంపులో సర్వం కోల్పోయిన నిర్వహితులకు ప్రభుత్వం తగినంత చర్యలు చేపట్టింది. అయితే సొంత గ్రామాలను వదిలి వెళ్లలేక కొన్ని కుటుంబాలు క్రిష్ణనది తీరంలోనే నేటికి జీవనం కొనసాగిస్తున్నారు. సరైన భూములు లేక చేపలవేట క్రిష్ణనది తీరంలో రైతు ఆశయానికి నిరాశగా మిగిలింది. తీర గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యపై 50 సంవత్సరాలుగా అక్కడే నివాసం ఉంటూ కష్టసుఖాలను తెలుసుకుంటూ క్రిష్ణనది ఉప్పొంగిన ప్రతిసారి అన్ని కోల్పోయిన ఆ మూడు మజార గ్రామాల ప్రజల స్థితిగతులపై ప్రత్యేక కథనం.. ఆంధ్ర- తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులోనే క్రిష్ణనది తీరంలోని నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలో ఎర్రమఠం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మజార గ్రామాలలో నివశిస్తున్న నీటి ముంపు నిర్వహితుల సమస్యలను ఇప్పుడు మనం తెలుసుకుందాం 50 సంవత్సరాలుగా సర్వం కోల్పోయి సొంత గ్రామాని విడిచి వెళ్లలేక పచ్చగా పండే పాడిపంటలు, క్రిష్ణనది తీరంలో కుటుంబాలతో కళకళాడుతున్న ఎన్నో గ్రామాలు క్రిష్ణమ్మ పరవలలో నీట మునిగాయి వద్దుపై ఉన్న జానాల గూడెంలో 50కుటుంబాలు సిద్దేశ్వరంలో 18 కుటుంబాలు, బలపాల తిప్పలో 60కుటుంబాలు నివశిస్తున్న ఈ తీర ప్రజలకు భూమి సాగు చేసుకునేందుకు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చట్టాన్ని అమలు చేసి ఆ భూములను సాగు చేయకూడదని ఇది వరకే ఆదేశాలు ఇచ్చారు. 2016 సంవత్సరంలో ఈ చట్టాని అమలు చేయడం విశేషం. రెండు వర్గాల మధ్య నలుగుతున్న ఈ మజార గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్రామాని భూమిని నమ్ముకున్న వారికి అవకాశం కల్పిస్తామంటూ మరో వర్గం ఇరిగేషన్ అధికారులు చెల్లించిన నష్టపరిహారం తీసుకోని మళ్లీ మాకు భూములు కావాలంటూ గ్రామాలు వదిలి వెళ్లిన కొందరు మళ్లీ అవే భూములు కావాలంటూ వస్తున్న ఆరోపణలపై అధికార యంత్రాంగం, ప్రజా పాలకులు అప్రమత్తమైయ్యారా లేక రెండు వర్గాల మధ్య ప్రజల సమస్యలను పరిష్కరించే మార్గానికి కృషి చేస్తున్నారనే విషయం తెలియాల్సి ఉంది. ప్రస్తుతం కృష్ణనది తీరంలో 50 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు ఇప్పుడిప్పుడే ఆ మజార గ్రామాలకు ప్రభుత్వాలు బాటలు వేస్తున్నారు. విద్యుత్, మంచినీటి సౌకర్యం రోడ్డు వసతులు కల్పించే విదంగా రూపకల్పన చేశారు. ఒక్కప్పుడు రవాణ సౌకర్యం లేక ఈ మూడు మజార గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల మద్యలో కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు 167కే జాతీయ రహదారి అభివృద్ధి పనులు, తీగల వంతెనా రావడంతో గ్రామాలలో నివాసాలు లేని వారికి కొత్త ఆశాలు చిగురించాయి. దశాబ్దాల తరబడి అక్కడే నివాసం ఉన్న నిర్వహితులకు ప్రభుత్వం ఇళ్ళపట్టాలు, భూమి సాగు చేసేందుకు అవకాశం కల్పిస్తారా లేక సొంత గ్రామాలు విడిచి వెళ్లిన ప్రజలకు అవకాశం కల్పిస్తారా అనే విషయంపై తీర గ్రామాల ప్రజలు సందిగ్ధం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైన్నప్పటికి ప్రభుత్వ అధికారులు, పాలకులు ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఆ 3 గ్రామాల ప్రజలను దగ్గరకు తీస్తారా లేక ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఆ ప్రజలను ఓట్లతో వాడుకుంటూ వదిలి వేస్తారా అనే విషయాని వేచిచూద్దాం. కొత్తపల్లి మండల తహశీల్దార్ ఉమారాణిని ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరగా... క్రిష్ణనది తీరంలో ఆంధ్రసరిహద్దులో నివాసం ఉంటున్న జానాల, బలపాల తిప్ప, సిద్దే శ్వరం గ్రామాలకు చెందిన ప్రజలకు భూమిసాగు చేసుకునేందుకు రెవెన్యూ ల్యాండ్ అక్కడ లేదని తెలిపారు. అది కేవలం ఇరిగేషన్ భూమి మాత్రమే ఉందని వివరించారు. క్రిష్ణతీరంలో నివశించే ప్రజ లకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అమలు చేసే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని ప్రభాతవార్తతో తహశీల్దార్ ఉమారాణి చరవాణి ద్వారా ఆమె అభిప్రాయం తెలియజేశారు.

# పెద్ద.. ప్లానింగే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పాత తేదీలతో గట్టెక్కిస్తారనే గ్యారంటీ ఉండడంతో ఇటీవల అక్రమ నిర్మాణాలు ఎక్కు వగా జరుగుతున్నాయి. సక్రమంగా ఉంటే వచ్చే మామూలు కంటే అక్రమ నిర్మాణాలకు ఆ(ధ నం)గా ఉంటుందని కొన్ని చోట్ల అధికారులే ఐడియా ఇచ్చి అక్రమ అంతస్తులకు చేయూతని స్తున్నారని తెలుస్తోంది. ఈ తంతు నడపడానికి కిందిస్థాయి సిబ్బందిని నియమించుకోగా బా గానే దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతస్తుల మడత ఇలా..! ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఆగస్టు 31కి పూర్తి చేసుకున్న భవనాలు, అపార్టుమెంట్లకు.. మాత్రమే బీపీఎస్ వర్తిస్తుంది. దీంతో ఆ తేదీకి ముందు నిర్మాణం పూర్తి చేసుకున్నట్లు పాత తేదీలను వేసి మేనేజ్ చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు బీపీఎస్ కి, అదనపు అంతస్తు నిర్మాణంలో విషయంలో కళ్ల మూసుకోడానికి వేర్వేరుగా వసూళ్లు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీపీఎస్ కు కేబినెట్ ఆమోదం.! బీపీఎస్ కు ఆగస్టు 4న కేబినెట్ ఆమోదించింది. ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి నిర్మాణాలు పూర్తయిన వాటికి ఈ వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతకుముందే దీనిపై ఊపందడంతో రెండు నెలల ముందు నుంచి అక్రమ నిర్మాణాలు విపరీతంగా జరుగుతున్నాయి. సాధారణంగా సామాన్యుడి ఓ ఇంటి నిర్మాణ అనుమతికి దరఖాస్తు చేస్తే ఆ ఫైలు కదలడానికి ముక్కుతూ మూలుగుతూ ఉంటుంది, కానీ అదనపు అంతస్తుల క్రమబద్ధీకరణ ఫైళ్లు మాత్రం దూసుకుపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లాలోనే ఎమ్మిగనూరు, ఆదోనిలో ఎక్కువగా బీపీఎస్ కిందకు వస్తున్న అంతస్తులు ఉండడంతో సిటీ ప్లానింగ్ అధికారుల పంట పండుతోందని ఆ శాఖలో చర్చ నడుస్తోంది. కట్టేయండి.. ఇచ్చేయండి..! బీపీఎస్ కింద క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం ఫీజుల మాట ఎలా ఉన్నా. ఇంత అంటూ టౌన్/సిటీ ప్లానింగ్, కొందరు కమిషనర్లు నోటిమాట ధరలు పెట్టేసుకున్నారంటా. 100 మీటర్ల లోపు విస్తీర్ణంలోని భవనాల్లో అదనంగా నిర్మించే ఒక్కో అంతస్తులకు, అపార్ట్ మెంట్ అయితే ఏకంగా ఫ్లోరులకు లక్షల్లో ముడుపులు పుచ్చుకుంటు న్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కర్నూలు జిల్లా , ఎమ్మిగనూరు, ఆదోని లో ప్రధానంగా ఎమ్మిగనూరు పురపాలక సంస్థ పరిధిలో అపార్డు మెంట్లు అధిక సంఖ్యలో ఉన్నట్లు సమాచారం. నిర్మాణంలో ఉన్నవే వందలకుపైగా ఉంటాయి. ఇప్పుడు వాటికి ఫ్లోర్లు అదనంగా నిర్మించుకోవడానికి ఎలాంటి ప్రక్రియా లేకుండా బీపీఎస్ కింద ఫీజు చెల్లించి, అధికారులకు అనధికార ఫీజు చెల్లిస్తే పనైపోతుందనే విమర్శలు ఉన్నాయి. ఆ ఫ్లోరులో ప్లాట్లు నిర్మించి ఎంచక్కా అమ్మేసుకోవచ్చు. నగర, పురపాలక సంస్థల ను అనుకొని ఉన్న పంచాయతీల పరిధిలో కూడా ఈ తంతు సాగుతోందని సమాచారం.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం



**కొత్తపల్లె, నవంబరు 9, ప్రభాతవార్తః** పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య అన్నారు. ఆయన ఆదివారం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన కొత్తపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన హరికృష్ణ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్‌రెన్సు చెక్కును ఆయన భార్య మేకల శ్రావణికి అందించారు. అనంతరం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ మృతిచెందిన హరికృష్ణ గత కొన్ని సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో సేవలు అందించారన్నారు. ప్రతికార్యకర్తకు కూటమి ప్రభుత్వం అన్నివేళల అండదండలుగా ఉంటుందన్నారు. శివపురం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.

# బలిజ సంఘీయుల కార్తీకమాస వనభోజనం విజయవంతం



**ఆళ్లగడ్డ, నవంబరు 9, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని కాశింతల క్షేత్రంలో ఆదివారం చేపట్టిన నియోజకవర్గ బలిజ సంఘీయుల కార్తీకమాస వనభోజనం విజయవంతమయింది, బలిజసంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు చరిత్రను రచించారని కుల సంఘాల గురించి కూడ ప్రతివిషయాన్ని విపులంగా ప్రసంగించారు. హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని బలిజ కులస్థులకు పిలుపునిచ్చారు. ఐక్యమత్యంగాపోరాడి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఇతర వర్గాలతో పాటు అత్యధికశాతం బలిజలు కూటమి ప్రభుత్వానికి గత ఎన్నికల్లో అండగా నిలబడ్డారని అలాంటి వర్గానికి ప్రభుత్వానికి న్యాయం జరగాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో దూపం అభిమన్యుడు ఆళ్లగడ్డ బలిజ సంఘం అధ్యక్షుడు నల్లగట్ల బాలుడు, గౌరవ అధ్యక్షులు డా.ఎంవి ప్రసాద్, ఆర్జీగారి నరసింహుడు (రిటైర్డు ఆర్మీ) రామిశెట్టి వీరభద్రుడు, అడ్వకేట్ సుబ్బరామిరెడ్డి,మలేరి మల్లయ్య, అవుల రాంపుల్లయ్య, ఆకుల చిన్న వెంకటసుబ్బయ్య, ప్రవీణ్ కుమార్, కొల్లం పుల్లయ్య, గుత్తి నరసింహుడు, ముడిమేల నాగరాజు, బొప్పాయి శ్రీనివాసులు, రాందాసు, సిద్ది నారాయణ, నీలి రామారావు, జిల్లా సుబ్బరాయుడు, పడకండ్ల మద్దిలేటి, మైలారు శ్రీనివాసులు, ఆర్జీగారి శ్రీను, జి ఆంజనేయులు, నల్లగట్ల పవన్, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, పాంపల్లె శ్రీకాంత్, జింకా రామస్వామి, నల్లవాగుపల్లె శ్రీకాంత్, దేవాంజనేయులు, బావికాడి గుర్రప్ప,చైతన్య కొండలరావు, మంగమ్మగారి ప్రసాద్ పాల్గొన్నారు.

# వందేమాతరం అంటూ స్కేటింగ్ క్రీడాకారుల ర్యాలీ

**కర్నూల్ హాస్పిటల్, నవంబర్ 9, ప్రభాతవార్త :**



కర్నూలు పట్టణంలో స్కేటింగ్ క్రీడాకారులు ఆదివారం ఉదయం స్కేటింగ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు 1875 వ సంవత్సరంలో బేకింగ్ చంద్ చటర్జీ రాసిన వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు రాష్ట్ర రోలర్ స్కేటింగ్ సంఘం ఆదేశాలతో కర్నూలు జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం ర్యాలీ నిర్వహించరూ, జాతీయ జండా ను చేత పెట్టి కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం నుంచి ఈ ర్యాలీ కొండారెడ్డి బురుజు వరకు కొనసాగింది ర్యాలీలో పలు పాఠశాలల స్కేటింగ్ క్రీడాకారులు జిల్లా స్కేటింగ్ సంఘం కార్యదర్శి అబూ బాకర్, కర్నూలు జిల్లా స్కేటింగ్ సంఘం సీఈఓ పి. సునీల్ కుమార్, స్కేటింగ్ సంఘ సభ్యులు శిరీష్ బాబు, వీరేశ్, నారాయణ, హనుమంతు, పలువురు క్రీడాకారుల తల్లి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# సుదూరంలో..పరీక్షా కేంద్రం..!

**: సుదూరంలో పరీక్షా కేంద్రం ఏర్పాటుతో 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ఇక్కట్లు..**
**: పగిడ్యాల ఏపి మోడల్‌స్కూలో రద్దుచేసిన 10వ తరగతి పరీక్షాకేంద్రం పునరుద్ధరించాలి**
**: 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు జిల్లా ఉన్నతాధికారులకు మోర..!**




**పగిడ్యాల, నవంబరు 9, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఉన్నత అశయంతో విద్యార్థుల సౌకర్యాలను దృష్టిలోవుంచుకుని మండల కేంద్రాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో మండలంలోని జెడ్పీపాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు అసౌకర్యానికి గురికాకుండా సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి వీలుగా పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అయితే అందుకు భిన్నంగా నంద్యాల జిల్లా పగిడ్యాల మండల కేంద్రమైన పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్ లో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షా కేంద్రం రద్దుచేసి సుదూరంలో ఉన్న మండలంలోని లక్ష్మాపురం అంచవద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. దీంతో పరీక్షా కేంద్రం రద్దుచేయడం వల్ల మండల కేంద్రంలో చదువుతున్న జెడ్పీపాఠశాల, ఏపి మోడల్‌స్కూల్ కెజిబివి విద్యార్థినీలు వేసవిలో మండుటెండల్లో విద్యార్థులు పరీక్షలు రాయడానికి వెళ్లి తిరిగి ఇళ్లకు చేరుకునేందుకు ఇబ్బందులకు గురవుతన్నారు. పగిడ్యాల జెడ్పీపాఠశాల, మండలంలోని నెహ్రూనగర్, ప్రాతకోట, విద్యార్థినీలు 10వ తరగతి విద్యార్థులు నందికొట్కూరు వెళ్ళిపరీక్షలు రాయడానికి ఇబ్బది పడుతున్నారనే ఉద్దేశ్యంతో విద్యార్థులు దూరంవెళ్లె శ్రమను తగ్గించేందుకు పగిడ్యాల జెడ్పీపాఠశాలలో ప్రథమంగా 1991-92 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పరీక్షాకేంద్రం ఏర్పాటు చేశారు. నాటి నుండి పరీక్షలు రాస్తువచ్చారు. అయితే 2016-17 విద్యాసంవత్సరంలో పగిడ్యాల ఏపి మోడల్ స్కూల్‌లో 10వ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. దీంతో పగిడ్యాల జెడ్పీపాఠశాల, పగిడ్యాల ఏపి మోడల్ స్కూల్ రెండు పరీక్షాకేంద్రాలలో మండలంలోని జెడ్పీపాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు సగం మంది పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షాకేంద్రంలో సగం మంది పగిడ్యాల ఏపి మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాస్తువచ్చారు. అయితే విద్యార్థుల సంఖ్య పెరగడంతో 2023-24 విద్యాసంవత్సరంలో ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో ప్రథమంగా 10వ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడంతో నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ముచ్చుమర్రి పరీక్షాకేంద్రంలో పరీక్షలు రాస్తున్నారు. 2023-24 విద్యాసంవత్సరంలో పగిడ్యాల ఏపి మోడల్ స్కూల్ 10వ తరగతి పరీక్షా కేంద్రం రద్దుచేశారు. 6 కిలోమీట్లదూరంలో ఉన్న లక్ష్మాపురం అంచవద్ద ఉన్న అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. దీంతో మండల కేంద్రంలో ఉన్న మూడు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పగిడ్యాల జెడ్పీ పాఠశాల, పగిడ్యాల ఏపి మోడల్ స్కూల్, కెజిబివి విద్యార్థినీ, విద్యార్థులు గురుకుల బాలికల పాఠశాల పరీక్షాకేంద్రంలో పరీక్షలు రాస్తున్నారు. దీంతో విద్యార్థినీ విద్యార్థులు వ్యయప్రయాసాలతోపాటు దూరం కావడంతో శ్రమపడుతున్నారు. పగిడ్యాల జెడ్పీ పాఠశాల, ఏపి మోడల్ స్కూల్, కెజిబివి ఈ మూడు పాఠశాలలకు చెందిన దాదాపు 180 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బందికి గురవ తున్నారు ప్రశ్నపత్రాలు భద్రపరచడానికి ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌ను కేటాయించారు పరీక్షా కేంద్రం 15కిలోమీటర్ల దూరంలో వుంది. ప్రశ్నపత్రాలను కొణిదేల, పగిడ్యాల మీదుగా లక్ష్మాపురం పకీక్షాకేంద్రానికి ప్రశ్నపత్రాలను తీసుకొని వెళ్లడానికి పరీక్షల నిర్వాహకులు ఇబ్బందలకు గురవుతున్నారు. పగిడ్యాల నుండి నందికొట్కూరు మార్గమధ్యంలో ఉన్న గురుకుల బాలికల పరీక్షా కేంద్రం వెళ్లాలంటే రోడ్డు శిథిలమైపోయింది. దీంతో తరచుగా ప్రమాదాలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. గత సంవత్సరం పరీక్షలు రాయడానికి విద్యార్థులు ఆటో వెళ్తున్నారు. ఈనేపథ్యంలో తృటిలో ప్రమాదం నుండి విద్యార్థులు బయటపడ్డారు. కావున అన్ని వసతులు కలిగిన పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో పరీక్షా కేంద్రం రద్దుచేశారు. మండల కేంద్రంమైన పగిడ్యాలలో ఉన్న మూడు పాఠశాల 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను దృష్టిలోవుంచుకుని పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో రద్దుచేసిన 10వతరగతి పరీక్షా కేంద్రాన్ని పునరుద్ధరించాలనీ విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయంలో బిల్వార్చన

**ఆలూరు, నవంబరు 9, ప్రభాతవార్త :** కార్తీక మాసం కార్యక్రమాలలో భాగంగా ఆలూరు పట్టణంలోని కోటవీధిలో ఉన్న శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం సంధర్భంగా ఆదివారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు అమ్మవారికి అభిషేంతో పాటు కుంకు



మార్చన అయ్యవారికి రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం అనంతరం బిల్వార్చన అత్యంత భక్తి శ్రద్దలతో చేశారు. ఆలయ అర్చకులు యుగంధర్‌స్వామి మాట్లాడుతు ఈ రోజు శివునికి ఎంతో ప్రీతికరమైన రోజు అని బిల్వార్చన చేయడం వలన ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని ధర్శించుకున్నారు. గంగాధర, శేఖర్, గోవిందు పాల్గొన్నారు.

## నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్‌ను పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో భారత రత్న మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని పురష్కారించుకొని ఈ నెల 11వ తేదీన నంద్యాల మున్సిపల్ టౌన్ ఆల్ నందు మైనార్టీ సంక్షేమ దినోత్సవం-2025 మరియు జాతీయ విద్యా



దినోత్సవం వేడుకలు నిర్వహించేందుకు జిల్లా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సబీహ పర్వీన్ టౌన్ హాలును పరిశీలించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఫిరోజ్ మాట్లాడుతు మైనార్టీల సంక్షేమం మరియు దేశంలో విద్యా సంస్కరణలకు భారత రత్న మౌలానా అబుల్ కలాం అజాద్ చేసిన సేవలను స్మరించుకున్నారు. 11న జరిగే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు ముఖ్య అతిథులుగా హాజరు అవుతారని ఆయన తెలిపారు. అస్మద్దీన్, అంజద్‌బాష. సిద్దికి మహామ్మద్, బాగగే పాల్గొన్నారు.

## వాల్మీకి బోయ గిరిజను రిజర్వేషన్ పునరుద్దరణ చేయాలి

**నందికొట్కూరు, నవంబరు 9, ప్రభాతవార్త :** మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి ఆధ్వర్యంలో నంద్యాలలో చేపట్టిన వాల్మీకి బోయ గిరిజన రిజర్వేషన్ పునద్దరణ చేయాలని చేపట్టిన మౌన దీక్షకు వాల్మీకి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర్‌నాయుడు పాల్గొని మద్దతు తెలిపారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతు మన జాతి హోక్కుల ససాధన కోజం గిరిజన




రిజర్వేషన్ పునరుద్దరణ కోసం జరిగగే ప్రతి ఉద్యమానికి మహర్షి వాల్మీకి బోయ సంఘం అండగా ఉంటుందన్నారు. ఇది రాజకీయ ఉద్యమం కాదు రాజ్యాంగ న్యాయం కోసం చేసే ప్రజా ఉద్యమమని కావున వాల్మీకి జాతి అందరు ఏకతాటిపై నిలబడి శాంతి మార్గంలో హాక్కును సాధించుకుందామని ఆయన పిలుపు నిచ్చారు. వాల్మీకి బోయ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ..ప్రజా ఉద్యమం పోస్టర్ విడుదల

**నందికొట్కూరు, నవంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశ్యాల మేరకు ఈ నెల 12న తలపెట్టిన కోటి సంతకాల సేకరణ..ప్రజా ఉద్యమం పోస్టర్లను వైసిపి నాయకులు విడుదల చేశారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయం వద్ద వైసిపి పట్టణ అధ్యక్షుడు మన్సూర్ ఆధ్వర్యంలో జరిగిన నాయకులు మాట్లాడుతు పేద విద్యార్థులకు మెడిసన్ చదువును కూటమి ప్రభుత్వ దూరం చేసే కుట్రలో భాగంగా మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు ఎన్నికల్లో మా కుటుంబాన్ని ఆశీర్వదించారు

**నంద్యాల, నవంబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల పట్టణంలో ఆర్యవైశ్యులు అందరూ ప్రతి ఎన్నిల్లో మా కుటుంబాన్ని ఆదరిస్తున్నారని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ఆదివారం కార్తీక మాసం సంధర్భంగా శ్రీప్రథమ నంది దేవాలయంలో శ్రీబాలాజీ కాంప్లెక్స్ ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజనా కార్యక్రమానికి ఫిరోజ్ హాజరయ్యారు.ఆయన మాట్లాడుతు నంద్యాల నియోజకవర్గంలో ఉన్న ఆర్యవైశ్య అందరు మా కుటుంబాన్ని ఆశీర్వ దిసస్తున్నారని వారికి ఏ సమస్య వచ్చినా మా తండ్రి మంత్రి ఎన్ఎండి ఫరూక్ నేను అండగా ఉంటామని, మా కుటుంబం రాజకీయాలలోకి వచ్చినప్పటి నుండి ఆర్యఐశ్యుల ఇళ్ళ మధ్యనే మా ఇల్లు ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్‌లాల్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుబింగుమల్ల శ్యాహ్ సుందర్ గుప్తా, బింగుమల్ల సుబ్బలక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి నాగశ్రీధర్, కోట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## 12న చేపట్టే వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేయండి

**– వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు బొంతల మధుసూదన్‌గుప్తా, జెడ్పీటీసీ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి**

**గడివేముల, నవంబరు09, ప్రభాతవార్త;** ఈనెల 12న చేపట్టే వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు బొంతల మధుసూదన్‌గుప్తా, జెడ్పీటీసీ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు



ప్రజా ఉద్యమ ర్యాలీ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమ ర్యాలీని చేపడుతుందని, ప్రజలు, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్నివర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంతవుకు ఉద్యమిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, ఎంపీటీసీ మహేశ్వర్‌రెడ్డి, రఘు మాధవరెడ్డి, సి.వి.రమణయ్య, బిలకలగూడూరు చంద్రశేఖర్‌రెడ్డి, పెసరవాయి ఎల్లారెడ్డి, బొల్లవరం చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, తలారి బాలచిన్ని, ఆళ్లగడ్డ సర్వేశ్వర్‌రెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దహరివానం మండలంలో గజ్జహళ్లి గ్రామాన్ని కలపొద్దు..!

**– హొళగుంద మండలంతోనే గజ్జహళ్లి గ్రామం అభివృద్ధి – గ్రామపెద్దలు**

**హొళగుంద, నవంబరు09, ప్రభాతవార్త;** నూతనంగా ఏర్పాటయ్యే పెద్దహరివానం మండలంలో గజ్జహళ్లి గ్రామాన్ని కలప వద్దంటూ గ్రామపెద్దలు సంబంధిత అధికారులను కోరారు. గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు అందరూ కలిసి ఆదివారం



సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ మండలాలు ఏర్పాటైనప్పటి నుంచి హొళగుంద మండలం లోనే గజ్జహళ్లి గ్రామం ఉందని, హొళగుంద మండలంతోనే గజ్జహళ్లి గ్రామాభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి తాము హొళగుంద మండలంతోనే ముడిపడి ఉన్నామన్నారు. కొత్తగా ఏర్పడే పెద్దహరివాణం మండలంలో కలప వద్దన్నారు. గ్రామాన్ని విభజిస్తూ పెద్దహరివానంలో కలప రాదని అధికారులకు విజ్ఞప్తి చేశారు. హొళగుంద మండలంలోనే గజ్జహళ్లి గ్రామం కలిసి ఉండాలని ముక్తకంఠంతో నినదించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గజ్జహళ్లి తిమ్మారెడ్డి, గ్రామపెద్ద గిరిమల్ల, సర్పంచ్ నాగమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కెంచప్ప, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇమామ్‌హుసేన్, గ్రామపెద్దలు కురువ బీమ, పెద్దకంచప్ప, తిమ్మయ్య, కాసీంసాబ్, నజీర్, బుడెన్, రంగప్ప, బొజ్జప్ప, మోజెస్, రామలింగ, లింగప్ప, దస్తగిరి, పరుసప్ప, హుసేని, సుంకప్ప, హొన్నూరువలి, పతి, గిడ్డ లింగప్ప, ముకన్న, బసవ, ఎల్లప్ప, శివమూర్తి, పెద్దముకయ్య, కాజా పాల్గొన్నారు.

## చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు విరాళం

**బనగానపల్లె, నవంబరు 9, ప్రభాతవార్తః** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి హైదరాబాద్ వాస్తవ్యులు రెబ్బ భరత్‌కుమార్ వారి ధర్మపత్ని సంగీత వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు చందాను దేవలం మెంట్ కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ



అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తప్పిన పెనుప్రమాదము స్వల్ప గాయాలతో చిన్నపిల్లలు

**నంద్యాల, నవంబరు 9,ప్రభాతర్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి మీద పెను ప్రమాదము తప్పి ఆటో నిండి ఉన్న చిన్నపిల్లలకు స్వల్పగాయాలతో బయట పడగా ఆటో డ్రైవరుకు తీవ్రగాయాలతో అసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చిన్నిపిల్లలను తీసుకుని వెళ్లుతున్న అటోను



నూనెసల్లె ఓవర్ బ్రిడ్జి మీద కారు వేగముగా వచ్చిన అటోను డీకొట్టింది. దీనితో అటో డ్రైవరుకు తీవ్రగాయలు కాగా అందులో ఉన్న పిల్లలకు స్వల్పగాయాలతో బయట పడ్డారు.విషయం తెలుసుకున్న తాలూక పోలీసులు రంగ ప్రవేషము ,చేసి కారు డ్రైవరుపై కేసు నమోదు చేశారు.

## ఈనెల 16న కర్నూలులో మహా బలిజ వనభోజనం

**కర్నూలు విద్య, నవంబరు 9, ప్రభాతవార్తః** కర్నూలు నగర బలిజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వెనుక వున్న విజ్ఞాపీఠం స్కూల్ ప్రాంగణంలో మహా బలిజ వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు



కర్నూలు నగర బలిజ సంఘం అధ్యక్ష కార్య దర్శులు లక్ష్మన్న, రవికుమార్‌లు తెలిపారు. బలిజ సంఘం నాయకులతో కలిసి వనభోజన కరపత్రం విడుదల చేసి ఆ రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే వనభోజన కార్యక్రమంలో తులసి, ఉసిరి గోమాత పూజలు పిల్లలకు, మహిళలకు ఆటల పాటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు కుల ప్రముఖుల సందేశాలు ప్రతిభావంతులకు అభినందన సత్కారాలు షడ్రుసోపేతమైన విందు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఉంటాయన్నారు. రాష్ట్రస్థాయి కుల ప్రముఖులు హాజరవుతున్న మహబలిజ వనభోజన మహోత్సవానికి కర్నూలు నగరం జిల్లాలోని బలిజ సంఘీయులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. సంఘం నాయకులు ఆర్జా రామకృష్ణ, పత్తి ఓబులయ్య, రామస్వామి, చింతాసురేష్, జక్కుల స్వామిరెడ్డి, లక్ష్మీనారాయణ, ఇద్దం వెంకటరమణ, శ్రీనివాసమూర్తి, మల్లికార్జునమూర్తి, శ్రీనివాసులు, శింగంశెట్టి సోమశేఖర్, ఈశ్వర్‌కుమార్, సహదేవుడు, రామిరెడ్డి, ప్రకాష్, సుజాత, బ్రహ్మణి, విజయలక్ష్మీ, గంగాధర్, మురళీమోహన్, మధుబాబు, లక్ష్మీకాంతరెడ్డి, శంకర్, శ్రీకాంత్, శైలేష్, శేషు పాల్గొన్నారు.

## అంతరిస్తున్న రైతునేస్తాలు (తెల్ల కొంగలు)

**రుద్రవరం, నవంబరు 9,ప్రభాతవార్తః** ఒకప్పుడు పక్షుల కిల కిల రావాలతో పల్లెలు నిద్రలేచేవి. వేకువజామున పక్షులు పల్లెల్లోనే చెట్లపై అరుస్తు ఉంటే పల్లెల్లో ఉండే రైతులు నిద్రలేచి వ్యవసాయ పనులకు సిద్ధం అయ్యేవారు. ప్రస్తుత నవీన కాలంలో పక్షులు అంతరించిపోవడంతో పల్లెల్లో



కాకులు కూడ అరవడం లేదు. పక్షుజాతులు రామచిలుక, గోరువంక, కాకులు, లకుముఖీ పిట్టలు, గద్దలు, సాంబారు కాకులు, నల్ల కొంగలు, తెల్లకొంగలు, పిట్లలు, కోయిలలు, గుండ్లగూబలు, పావురాలు ఇలా అనేక రకాల పక్షులు పల్లెల్లో చెట్లపై సంచరిస్తు సందడి చేసేవి కాలక్రమేనా సెల్‌టవర్‌లు పంటలకు వాడుతున్న అనేక రకాల క్రిమిసంహారక మందుల ప్రభావంతోపలు రకాల పక్షులు అంతరించిపోతున్నాయి. వేలాది సంఖ్యలో ఉంటే పక్షులు ప్రస్తుతం తక్కువ సంఖ్యలో కనిపిస్తున్నాయి. నల్ల, తెల్ల కొంగల సంతతి పెరగడంతో గ్రామాల్లోని పచ్చని పంట పొలాల్లో ఉన్న ప్రదేశాల్లో కొంగలు సంచరిస్తు ఉండడంతో పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటున్నది. పక్షుల సంతతి తగ్గిపోవడంతో రైతులు పంట పొలాలపై ఆశించే తెగుళ్ళ నివారణ కోసం క్రిమిసంహారక మందులు చల్లుతున్నారు. ఈసమయంలో పంటలు అశించిన పురుగులను తిన్న పక్షులు చనిపోతున్నాయి. దీంతో రైతులకుమేలు చేసే పక్షులను రైతులు కాపాడుకోలేకపోతున్నారు. ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల్లో వేలాది కొంగలు సంచరిస్తు రైతులకు మేలు చేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పక్షు జాతులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పేద ప్రజల సమస్యల పరిష్కారపోరాటంలో కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి కీలకభూమిక

**పాములపాడు, నవంబరు 9, ప్రభాతవార్తః** పేద ప్రజల సమస్యల పోరాటంలో కా మ్రేడ్ చంద్రపుల్లారెడ్డి కీలకపాత్ర పోషించి ఆయన జీవితాన్ని ప్రజా సమస్యల పోరాటాలకే అంకితం చేశారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పాములపాడు మండలంలోని వేంపెంట గ్రామంలో చంద్రపుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా చంద్రపుల్లారెడ్డి స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు ఘన నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు



సంపదను దోచిపెడుతున్నారని మరో పక్క కార్మిక చట్టాలను అణిచివేస్తు చట్టాలను సవరిస్తున్నారనా న్నరు. చంద్రపుల్లారెడ్డి వెలుగోడులో జన్మించి ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తు మధ్యలో అపివేసి ప్రజా సమస్యల పోరాటాల్లో అకర్శితులై 1952లో నందికొట్కూరు శాసన సభ్యులుగా రాయలసీమ కరువు కాటకాలపై మద్రాసు అసెంబ్లీలో సుదీర్ఘంగా 7 గంటల పాటు ఉపన్యాసంచేశారని పేద ప్రజల కోసం భూమి పంపిణి చేయాలని తంగెడంచ, రావుల చెరువు వెయ్యి ఎకరాలు పగిడ్యాల, లక్ష్మాపురం తదితర గ్రామాల్లో భూమిని పంపిణిచేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. రైతు, కార్మికుల వ్యతిరేక విధనాలకు రైతులు, కార్మికులు ఏకమై పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉందని వారన్నారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె ఆరుణ్‌కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డె మ్రోకసీ కర్నూలు జిల్లా కార్యదర్శి మల్లిఖార్జున, ఐఎఫ్‌టియు నంద్యాల జిల్లా అధ్యక్షులు మజిద్ మియా, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి గోపాల్, పీడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, జిల్లా కార్యదర్శి రాంబాబు, నాయకులు ఆనంద్, మహేంద్ర, స్వాములు, గోవింద్, ఆశోక్ పాల్గొన్నారు.

## కూటమీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**గోనెగండ్ల, నవంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వంలోనే గ్రామీణా ప్రాంతాలు అభివృద్ధి చేందుతున్నాయని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు.ఆదివారం గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామంలో రూ.95 లక్షలతో ఏర్పాటు చేయబోతున్న సీసీరోడ్డు, డ్రైనేజి పనులకు మాజీ ఎంపీపీ హనుమంతు, మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యనాయుడు,గోనెగండ్ల,హెచ్ కైరవాడి సింగిల్ విండో అధ్యక్షులు రామాంజినేయులు, తిమ్మారెడ్డి, ఎమ్మిగనూరు



మార్కెట్ యార్డు డైరెక్టర్ ప్రభాకర్ నాయుడులు కలిసి భూమిపూజ పనులకు శ్రీకారం చుట్టారు. వారు మాట్లాడుతూ కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి సహకారంతో గాజులదిన్నె గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హమీ మేరకు ఈపనులు చేపట్టడం జరిగిందన్నారు.ఇప్పటికై పలు సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెలుతున్నామని తెలిపారు. టీడీపీ నాయకులు చంద్ర,ఉప సర్పంచ్ రాజు,మాజీ సర్పంచ్‌లు సంజన్న, యాకోబు, రమణచౌదరి, రాజేష్, తెలుగుయువత నాయకులు ఐరన్‌బండ మాభాషా, హరికృష్ణ, కాంట్రాక్టర్ చిన్ననేలటూరు నాగన్న, భారతం రహంతుల్లా, రాంపురం రఫిక్, రామేష్‌నాయుడు, నాగరాజు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యకళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

**కొత్తపల్లె, నవంబరు 9,ప్రభాతవార్తః** వైద్యకళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని వైఎస్సారిసీపీ నాయకులు నాగంపల్లి సొసైటి మాజీ చైర్మన్



మద్దిరాల రామసుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సింగరాజుపల్లెలో వైద్యకళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తు కోటీ సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్యవిద్యను పేద, మధ్యతరగతి విద్యార్థులకు దూరం చేయాలనే యోచనతోనే కళాశాలల ప్రైవేటీకరణకు పూనుకుందన్నారు. ప్రభుత్వం ఈదుర్చ్యను అపకపోతే ఎంతోమంది వైద్యవిద్యార్థుల జీవనం అస్తవ్యస్తం అవుతుందన్నారు. సంతకాల సేకరణతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేద్దామని పిలుపు నిచ్చారు. ప్రజా వైద్యం, ప్రజల హక్కు వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. వైసీపీ నాయకులు సంపత్ కుమార్, కుమ్మరి లక్ష్మయ్య, కృష్ణయ్య, అంకిరెడ్డి, నక్కాజాన్, భాగ్యం రమణ, జంగా కరుణాకర్, నాగిరెడ్డి, కోటరెడ్డి,పరమేష్‌రెడ్డి,చంద్రకాంత్,పృద్వీరాజ్, మనోహార్,రాజు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## యాదవులు అన్ని విధాల అభివృద్ధి చెందాలి

**కర్నూల్ హాస్పిటల్, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఈరోజు కర్నూలు నగరం నందు రూపాల సంగమేశ్వరం జగన్నాథ గట్టు నందు యాదవుల కార్తీక వనభోజనం మహోత్సవం శ్రీ జి. ఏ కృష్ణమూర్తి యాదవ్, సింధు నాగేశ్వరరావు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్తీక మాసం మానవాళికి అతి పవిత్రమైన మాసం అందరు ఈ



మాసం అంతా శివకేశవులను అతి పవిత్రంగా పూజలు నిర్వహించి, ఉపవాస దీక్షలు చేసి ఆ భగవంతుని కృపా కటాక్షం మనందరిపై ఉండాలని రాష్ట్రము సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో రైతుల పంటలు పండి సంపద విరిసిల్లాలని కోరుకుంటూ, యాదవులు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగి ఎన్నో పదవులు చేపట్టి విద్యా ఉద్యోగాలలో మంచి పదవులు పొంది సామజికంగా, ఆర్థికంగా బలోపేతం కావాలని కోరుకుంటున్నాము. అలాగే కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణన చేపట్టడం జరుగుతుంది. జనాభా కులగననం తర్వాత యాదవుల సత్తా ఏంటో చూపించాలి. మన యాదవులలో అనేక అనేకమంది గొప్ప వారు ఉన్నారు. ఎన్నో మంచి మంచి వృత్తులలో కొనసాగుతున్నారు. యాదవులంతా ఒక్కటై సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం కావాలి అని పిలుపునిచ్చారు

## శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు 9, ప్రభాతవార్త :** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీస్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆధివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థానసేవగా(సర్కారిసేవగా) జరిపించారు. ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోక కల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని



పఠించారు. నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజను జరిపించారు. శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు చేసారు.

## ఎట్టకేలకు స్పంధించిన విధ్యుత్ అధికారులు

**– వార్త ఎఫెక్ట్**

**మిడుతూరు, నవంబరు 9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మిడుతూరులోని ఎస్సీ కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలపై యమపాశంలా వేలాడుతున్న విధ్యుత్ తీగలు అని తెలుగు జాతీయ దిన పత్రికలో వెలువడిన కథనానికి విధ్యుత్ అధికారులు స్పందించారు. పాఠశాల వద్ద వేలాడుతున్న ప్రాంతంలో నూతన విధ్యుత్ స్థంబాన్ని ఏర్పాటు చేసి పాఠశాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విధ్యుత్ అధికారులు చేశారు. దీంతో ఎంతో కాలంగా ప్రమాదకరంగా విషయాన్ని వార్త ప్రచరించి సమస్య పరిష్కారం అయ్యేలా చేసిన వార్త యాజమాన్యానికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**గడివేముల, నవంబరు 9, ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గడివేముల మండల కన్వీనర్, పీఏసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. కర్నూలు శ్రీచక్ర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రమైన



గడివేములలో మండల కన్వీనర్ మరియు పీఏసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, యువ నాయులు దేశం శివనాగిరెడ్డి అధ్యక్షతన ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శ్రీ చక్ర ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తామన్నారు. పేదప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందిసామని చెప్పారు.దేశం రామచంద్రారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 7 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

**కొలిమిగుండ్ల, నవంబరు 9, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామ ఊరు బయట కంపచెట్లలో ఆదివారం సాయంత్రం 7 మంది పేకాట అడుతుండగా సమాచారం తెలుసుకున్న సిఐ రమేష్‌బాబు ఆయన సిబ్బంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.20,620ల నగదు స్వాధీనం చేసుకొని 7 మందిపై పేకాట కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు తెలిపారు.

## దేశంలో ఓబీసీ జన గణన చేపట్టాలి

**ఆదోనిలీగల్, నవంబరు09, ప్రభాతవార్త;** దేశంలో ఓబీసీ జనగణన చేపట్టాలని బాంసెఫ్ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ హరిప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆదోనిలోని బీసీ



ఫెడరేషన్ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు అధ్యక్షతన బీసీ సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి బాంసెఫ్ ఓబీసీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్‌కమిటీ సభ్యులు డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ వి.వి.సుబ్రహ్మణ్యం, ఇంటలెక్చువల్ ఆర్గనైజేషన్ ప్రతినిధి ఖధీరుల్లా మరియు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ దేశంలో సింహాలు, పులులు, జింకలు, పశువులు, చెట్లు ఇలా ప్రతి వాటి లెక్కలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయన్నారు. ఎప్పటికపుపడు వాటిని లెక్కిస్తూనే ఉన్నారన్నారు. కానీ దేశంలో ఓబీసీల కుల ఆధారిత జనగణన చేయకపోవడం వెనక పాలకుల కుట్ర దాగి ఉందన్నారు. 1871 నుంచి ఓబీసీలో జనగణన పట్లపాలకులు చేస్తున్న కుట్రల గురించి ఆయన విపులంగా వివరించారు. బీఏఎంసీఈఎఫ్, నేషనల్ ఓబీసీ సంఘం తరపున ఓబీసీలో కుల ఆధారిత జనగణన చేయాలని డిమాండ్ చేశారు. బ్రిటీష్ కాలం తర్వాత స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఓబీసీల కుల ఆధారిత జన గణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. డిసెంబర్ 14వ తేదీన జరిగే కర్నూలు జిల్లా ఓబీసీ మహాసభలకు ఓబీసీలు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.సాయిబాబా, ఆదోని డివిజన్ ఆర్గనైజర్ సెక్రెటరీ షేక్షావలి, ఆదోని తాలూకా ప్రెసిడెంట్ ఎం.చెన్నబసప్ప, నల్లారెడ్డి, ఈరన్నయాదవ్, ఎం.వీరభద్ర, బి.మల్లేశ్వరప్ప, కుంకనూరు వీరేష్, సీనియర్ విద్యార్థి నాయకులు హరికృష్ణ, అఖండ(బీడీఎస్ఓ), నాయకులు, టీచర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## వేరుశనగలో విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి

**– దేవనకొండ ఏఓ ఉషారాణి**

**దేవనకొండ, నవంబరు 9, ప్రభాతవార్త;** రబీ సీజన్‌లో వేరుశనగను సాగుచేస్తున్న రైతులు విత్తు సమయంలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి(ఏఓ) ఉషారాణి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎం45, ట్రైకోడెర్మా విరిడిలచే వేరుశనగ విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు. విత్తనశుద్ధి చేసుకోవడం వల్ల వేరు పురుగు, ఎండుతెగులు నివారించుకోవచ్చున్నారు. అలాగే అధిక దిగుబడులు కూడా సాధించవచ్చున్నారు.



# రోడ్డుపై నూర్పిళ్లు నిత్యము.. ప్రమాదాలు

: అదుపుతప్పుతున్న బైకులు కార్లు
: ఇటీవల అక్కడే ఇద్దరు మృతి
: పట్టించుకోని పోలీసులు







**కోవెలకుంట్ల, నవంబరు 9,ప్రభాతవార్త :** రైతులు పండించిన దాన్యామును గతంలో కళ్లాల్లో అలాగే పొలాలోనే అరుబెట్టి విక్రయాలు జరిపే వారు కాని కాలానుగుణంగా వచ్చిన మార్పులు దృశ్య రైతులు ఎక్కడ పడితే అక్కడ దాన్యామును అరబెట్టటము పరిపాటి అయింది ముఖ్యంగా అర్అండ్‌బి రోడ్డును నూర్పిడి కళ్లాలుగా మారడముతో నిత్యము ప్రమదాలు చోటు చేసుకుంటాయి. కోవెలకుంట్ల జమ్మలమదుగు అర్అండ్‌బి రోడ్డు వెంట రైతులు దాదాపు నెలరోజుల నుండి రోడ్డును నూర్పిడి కళ్లలాలు తయారు చేసుకుని రాక పోకలకు తీవ్ర అంతరాయము కలిగిస్తున్నారు. రాత్రి సమయాల్లో అక్కడే రైతులు మంచాలు వేసుకుని దాన్యానమునకు కాపలాగా ఉంటున్నారు. ముఖ్యంగా అల్లూరు మాయలూరు గ్రామాల మద్య రోడ్డు వెంట దాదాపు ఒక కిలో మీటరు పొడువున ఈ మొక్క జొన్న వద్దు అరబెట్టిడానికి రోడ్డు నూర్పిడి కళ్లంగా మార్చారు ఇటీవల అక్కడ నిత్యము బైకు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయిన వాహనము దారులు అంటున్నారు. ఇటీవల అక్కడే ఇద్దరు మృతి చెందారని వాహనదారులు అరోపిస్తున్నారు. ఇక బైకు ప్రమాదాలు రోజుకు మూడు నాల్గు జరుతున్నాయి. శనివారము ఉదయము ఒక యువకుడు ఎదురుగా వస్తున్న వాహనాన్ని క్రాస్ చేయబోయి ప్రమాదానికి గురి అయ్యాడు దీనితో బైకు పూర్తి దెబ్బతిన్నది యువకుడికి గాయలు కూడా కావడము జరిగింది. ఇక బారీ వాహనాలు అంటే లారీలు, అర్టిసి బస్సులు అలాగే స్కూలు బస్సులు అ రోడ్డులో నిత్యము వందల సంఖ్యలో తిరుగు తుంటాయి వారి అవస్తలు వర్ణనాతీతము ఎవరికి చెప్పాలో అర్థము కాకా గంటల తరబడి ఎదురెదుగా నిలిచి పోతున్నాయిని అంటున్నారు. ఇంత జరుగుతున్నా కూడా నివారించాల్సిన పోలీసులు మాత్రం శోద్యము చూస్తున్నారనే అరోపనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన వాహనదారుల గోడును పట్టించుకోవాలని కోరుతున్నారు.

# శ్రీశైలం మండలం నుండి రేషన్ బియ్యం అక్రమ తరలింపు





**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు9,ప్రభాతవార్త :** తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి పేదవాడికి ప్రభుత్వం రేషన్‌బియ్యం అందించడం జరుగుతుంది.ఈ బియ్యం అక్రమ తరలింపు రోజురోజుకు పెరిగిపోతుంది.శ్రీశైలం నియేజక వర్గం, శ్రీశైలం మండలం నుండి రేషన్ బియ్యం మాఫీయా అడ్డు,అదుపులేకుండా యద్దేచ్ఛగా చెక్‌పోస్టులను సైతం దాటవేస్తున్నారు అక్రమార్కులు. సుండిపెంట గ్రామంలో అక్రమార్కులు ద్విచక్ర వాహనాలపై తాము ఏర్పాటు చేసుకున్న అడ్డాలకు తరలించుకు పోయి టన్నుల కొద్ది బియ్యం తరలిస్తున్న ఎ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోవడం లేదంటున్నారు కాలనీ ప్రజలు.పేదల బియ్యం పెద్దలకు వరంలా మారాయని ఆరోపణలు కూడా వెల్లువేత్తుతున్నాయి.ఈ బియ్యం తరలింపులో స్థానికేతరులు దర్జాగా వచ్చి అక్రమంగా తరలించుకుపోవడం కాలనీలో చర్చానీయాంశంగా మారింది.పెద్ద మొత్తంలో రేషన్‌మాఫీయా జరుగుతుందని కాలనీలో కోడై కూస్తుంటే అయా శాఖల అధికారులు తమకేమి పట్టదన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న విషయం అశ్చర్య ంకు గురిచేస్తుంది.ఈ రేషన్ బియ్యం తరలింపులో అధికారుల మౌనమేలానోయి అంటున్నారు కాలనీ ప్రజలు.ఈ తరలింపు వెనుక ఏమైన పెద్దల హస్తం ఉండటంతోనేనా అధికార యంత్రాగం కూడా చూసి చూడనట్లు వ్యవహారించడం అనేది కూడా ప్రశ్నర్థకంగా మారింది.పేదల బియ్యం అక్రమ తరలింపుపై పెద్దల కన్నుపడితే రేషన్ మాఫీయాదారుల నుండి ఎవరేవరకి ఎంతేంత ముట్టుతున్నట్లో వెలుగు చూడాల్సి ఉంది.ఏమి ముట్టకపోతే చూసి చూడనట్లు వ్యవహారించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నర్థకంగా మారింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రేషన్ బియ్యం అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేసింది.అయినప్పటికిని అక్రమార్కులు ఎదో ఒక రూపంలో తరలింపు కొనసాగుతూనే ఉంది.ఇందుకు నిదర్శనం శనివారంనాడు శ్రీశైలక్షేత్రంలో వందల కొద్ది కేజిల బియ్యం పోలీసులు పట్టుకోని స్వాదీనం చేసుకోవడమే ప్రత్యక్ష సాక్ష్యం.పెద్దల హస్తం లేనిదే ఇంత దర్జాగా అక్రమార్కుల అటలు సాగుతాయా...? అని కూడా కాలనీలో చర్చగా మారింది. అక్రమంగా తరలిపోతున్న రేషన్ బియ్యంపై జిల్లా ఉన్నతాధికార యంత్రాంగం,శ్రీశైలం నియేజకవర్గం ప్రజాప్రతినిధి చోరవచూపి తరలిపోతున్న అక్రమ బియ్యంకు అడ్డుకట్టు వేయాలని కాలనీ ప్రజలు కొరుతున్నారు.

# శ్రీశైలంలో 14న కోటి దీపోత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు9, ప్రభాతవార్త :** కార్తిక మాసోత్సవాల సందర్భంగా నాల్గవ శుక్రవారం 14వ తేదిన దేవస్థానం కోటిదీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు.ఆలయ ముందుభాగంలో గంగధర మండపం వద్ద సాయంత్రం గం.6.00ల నుంచి ఈ కోటి దీపోత్సవం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఇందు కోసం ప్రత్యేక వేదిక కూడా సిద్దం చేయడం జరుగుతుందన్నారు.ఈ కోటీ దీపోత్సవంలో పాల్గోనదలచిన భక్తులు 12వ తేది సాయంత్రం గం.5.00లలోగా దేవస్థాన కార్యలయంలోని ప్రజాసంబందాల విభాగం నందు వారి పేర్లను నమొదు చేసుకోవలసిందిగా తెలిపారు.ఈ దీపోత్సవానికి కావలసిన పూజాద్రవ్యాలన్నింటిని దేవస్థానమే సమకూరుస్తుందని అన్నారు.ఈ కోటి దీపోత్సవం పద్మశ్రీ పురస్కారగ్రహిత డా.మాడుగుల నాగఫణీశర్మ వారిచే శ్రీశైలక్షేత్రం కోటిదీపోత్సవం అనే అంశంపై ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.కావున భక్తులు ఈ కార్యక్రమములో పాల్గోని తరించవలసినదిగా వారు కోరారు.

# వైఎస్సార్‌సీపీ ప్రజాఉద్యమంను విజయవంతం చేయండి- కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,నవంబర్9,ప్రభాతవార్త** పత్తికొండ పట్టణంలో ఈనెల12న నిర్వహించే వైఎస్సార్‌సీపీ ప్రజాఉద్యమంను విజయవంతం చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.పత్తికొండ పట్టణంలో జరగబోయే మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేక ర్యాలీ(వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం)కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు,కార్యకర్తలు,మేధావులు అందరు సమిష్టిగా హాజరు కావాలని కోరుతూ స్థానిక వైకాపా కార్యాలయంలో ఆదివారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి రాష్ట్ర,జిల్లా,మండల నాయకులతో కలిసి ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ ర్యాలీని చేస్తున్నామన్నారు.ప్రజల సొమ్ముతో నిర్మాణదశలో ఉన్న పది మెడికల్ కళాశాలలకు నిధులు లేవని సాకుతో సిఎం చంద్రబాబునాయుడు వాటిని బినామీలకు అప్పగించే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.ప్రజా ఆరోగ్యహక్కును కాపాడుకనేందుకు ప్రతి ఒక్కరు ర్యాలీలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ వైద్యవిద్యను రక్షించే ఉద్యమంలో ప్రజలే బలమన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి,ఆర్డీఐ ప్రధాన కార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,పత్తికొండ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి,వెల్దుర్తి సర్పంచ్ ముత్యాల శైలజ,నాయకులు సూదేపల్లి శరభారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి,ఆవులవెంకటేశ్వర్లు,వెంకటేశ్వరరెడ్డి, రామళ్లకోట శ్రీనివాసులు,బాష,నర్సాపురం క్రిష్టారెడ్డి, జి.యస్.ఆరిఫ్,హనుమంత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మహానంది, నవంబరు 9, ప్రభాతవార్తః** మహానంది మండల పరిధిలోని కాశిరెడ్డి ఆశ్రమ పరిసర ప్రాంతంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జార్ఖండ్‌కు చెందిన పవన్ (26) అనే వ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. గాజులపల్లె రైల్వేస్టేషన్ సమీపంలో వున్న మరకత లింగేశ్వరస్వామి ఆలయంలో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఫారం గ్రామంలో పాల కోసం బైక్‌పై వెళ్తుండగా బుక్కాపురం నుండి గాజులపల్లె వైపు వెళ్తున్న బోలేరో వాహనం ఢీకొంది. తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అహోబిలేషుని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, నవంబరు 9, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ, దిగువ అహోబిల క్షేత్రాలను ఆదివారం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దర్శించుకొని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్‌స్వామి, వేదపండితుల బృందం ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీప్రహ్లాదవరదస్వామి వారికి అష్టోత్తర శతనామార్చన పూజలు నిర్వహించారు. అనంతరం రంగనాయక మంటపంలో అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆహోబిలం మఠం సీఈవో సౌందరాజన్, టీడీపీ మండల కన్వీనర్ శీలం హరికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను.. ప్రైవేటీకరణ చేయడం సరికాదు

– మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ, నవంబరు 9, ప్రభాతవార్తః** పేదలకు ఉచిత వైద్యం అందించాలని అలాగే ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమిప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం సరికాదని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఎల్ఎం కాంపౌండ్‌లో వైసీపీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిలిపివేయాలని రాష్ట్రగవర్నర్‌కు రచ్చబండ ద్వారా కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు అప్పగించడం హేయమైన చర్య అన్నారు.పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే అవకాశంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు అప్పగించడం పేద ప్రజలకు అన్యాయం చేయడమే అన్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీలో కోటీ సంతకాల కార్యక్రమం చేపట్టిందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిలిపివేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా అమలచేయాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి, కౌన్సిలర్ గోట్లూరు సధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మాదం చెన్నయ్య, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను.. సద్వినియోగం చేసుకోండి

– ట్రైనీ కలెక్టర్లు శివంసింగ్, శివానీ, శివానందారన్, మైఖేల్, ఆల్‌ఫ్రెడ్



**హొళగుంద, నవంబరు09, ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ట్రైనీ కలెక్టర్లు శివంసింగ్ (యూపీ), శివానీ(యూపీ), శివానందారన్(తమిళనాడు), మైఖేల్(కేరళ), నిదియా(కేరళ), ఆల్‌ఫ్రెడ్(కేరళ) అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండలకేంద్రమైన హొళగుందలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యులు రాధ, భరత్‌లను ఆసుపత్రిలోని సదుపాయాలు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలు, అత్యవసర చికిత్సలు, అంబులెన్స్ సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లా కేంద్రానికి 130 కి.మీ. దూరంలో ఉన్న హొళగుంద పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు ఎంపీడీఓ విజయలక్ష్మి, సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, రవిశంకర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాంతకంగా మారిన.. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..!

- అక్కడనే.. రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగులు.. చిరువ్యాపారాలు
- పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించండి
- ట్రాన్స్‌కో అధికారులకు స్థానికుల వినతి



**కోడుమూరు,నవంబర్ 9, ప్రభాతవార్త :** నిరంతరం జనజీవనంతో రద్దీగా ఉన్న పాతబస్టాండు ప్రాంతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రాణాంతకంగా మారింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ప్రధాన రహదారి మార్గంలో నిమిషం గ్యాప్ లేకుండా రవాణా రాకపోకలు సాగుతున్న ఈ రహదారి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదంచుల్లో ఉంది. దీంతో ఈ మార్గాన సంచరించే రవాణా రాకపోకలతో పాటు,పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్నాయి. జనవాసాలు సంచరించే ప్రాంతాలల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుతో ప్రమాదాలకు నెలవుగామారాయి. అంతే గాక ఈ మార్గాన ట్రాఫిక్ సమస్యలు కూడా మరో సమస్యగా మారాయి. ఈ రహదారి దగ్గర ఎక్కడ పడితే అక్కడ ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయడంతో మరిన్ని ఇబ్బందులు కలుగజేస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతం దగ్గర విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వల్ల ఎప్పుడు ఏ క్షణాన్న విద్యుత్ ప్రమాదం సంభవిస్తుందోనన్న భయంతో బిక్కు బిక్కు మంటు రహదారిని దాటాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. వీరే గాక ఈ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఉన్న పలు వ్యాపార దుఖాణదారులు కూడా ఇలాంటి భయాలతోనే కాలం ఈడుస్తున్నారు. ఇదే గాక పట్టణంలో పలు చోట్ల కూడా జనం రద్దీగా తిరిగే ప్రదేశాలల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లును ఏర్పాటు చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్న స్థానిక ప్రజలంతా అనేక సార్లు ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఇటీవల కాలంలో అధికారుల వైఫల్యాల మూలంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల బారిన ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇలాంటి వాటిపై ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు యుద్ధప్రాతిపదికనగా ప్రమాదాలను నిలువరించే విధంగా అవసరమయ్యే చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని స్థానిక ప్రజలంతా పెదవిరుస్తున్నారు. అంతే గాక ప్రమాదాలపై ఎవ్వరికి వారు బాధ్యతలను విస్మరించడంతోనే రెప్పపాటులో ఘోర ప్రమాదాలు జరిగిపోతున్నాయి. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి తక్షణమే ప్రాణాంతకంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# 12నకోటి సంతకాల ఉద్యమము



**నంద్యాల, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి** మెడికల్ కాలేజిలు ప్రవేటీకరణకు వ్యతిరేఖముగా తలపెట్టిన కోటి సంతకాల కార్యక్రమములో బాగగంగ ఈ నెల 12న ఉద్యమము చేస్తున్నామని ఎమ్మెల్సీ ఇస్సాకు బాష చెప్పారు. అదివారము కోటి సంతకాల ప్రజా ఉద్యము వాల్ పోస్టులను ఎమ్మెల్సీ అవిష్కరించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ పేదవాడు డాక్టర్లు కాకుండదనే కుట్రతో ముఖ్యమంత్రి మెడికల్ కాలేజిలను ప్రవేటీకరణ చేస్తున్నారని అరోపించారు.

# కూటమి ప్రభుత్వంలో త్వరితగతిన సమస్యలు పరిష్కారం -ఎమ్మెల్యే



**నందికొట్కూరు,నవంబరు 9,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరిగతిన పరిష్కారం అవుతున్నాయని నిరంతరం ప్రజా సంక్షేమము కోసం ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తోందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వగులయ్యకు రూ,35,227, లక్ష్మిదేవికి రూ.1,69,579 మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా సమాయ సహకారులు అంధిస్తుందన్నారు. గత ప్రభుత్వం సి.ఎం.రిలీఫ్ ఫండ్‌ను పక్కన పెట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ప్రజలు సి.ఎం.రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, హేశ్వర్‌రెడ్డి, సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి పిఎస్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

**వెల్దుర్తి,నవంబర్9,ప్రభాతవార్త** వెల్దుర్తి పిఎస్‌లో ఆదివారం మండలంలోని రౌడీషీటర్లకు వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్,ఎస్సై నరేష్‌లు కౌన్సెలింగ్ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ మీరు ఏయే కేసుల్లో రౌడీషీటర్‌లుగా ఉన్నారో మీ చరిత్ర అంతా మాకు ఎప్పటికప్పుడు తెలుస్తుందన్నారు.ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంత జీవనం గడపాలన్నారు. అలా కాదని గ్రామాల్లో గొడవలకు దిగడం,అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లడం చేస్తే పోలీస్ తరహా కౌన్సెలింగ్ తప్పదని హెచ్చరించారు.మంచి ప్రవర్తనతో మసలుకోవాలన్నారు. వెల్దురి ఎస్సై ఎం.నరేష్,సిబ్బంది పాల్గొన్నారు.



# టిడిపి నాయకురాలు వైకుంఠం జ్యోతి నోరు అదుపులో పెట్టుకోవాలి

**ఆలూరు,నవంబరు 9,ప్రభాతవార్త:** టిడిపి నాయకురాలు వైకుంఠం జ్యోతి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేదిలేదని వైఎస్సార్సీపి సీనియర్ నాయకుడు అరికేర వెంకటేష్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు మా నాయకుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురించి కానీ ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి గురించి మరొకసారి తప్పుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని ఆయన తెలిపారు. ప్రజల మద్దతు ఇచ్చి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించారని అలాంటి వ్యక్తిని ఆలూరులో తిరగకుండా చేస్తామని వైకుంఠం జ్యోతి అనడం దారుణమని, ఆలూరు ఏమైనా మీ చం ద్రబాబునాయుడు జాగీరా లేక మీ జాగీరా ఎమ్మెల్యేకు ప్రజా బలం ఉందని ఎవరి బెదిరింపులకు భయపడే ప్రసక్తేలేదని ఆయన సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఆలూరు మండల కన్వీనర్ మల్లికార్జున, మహిళా నాయకురాలు మంగమ్మ, రమణమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆదోని పట్టణంలోని.. బండిమెట్టలో ఘోర..అగ్నిప్రమాదం

: పరామర్శించినటిడిపి యువ నాయకుడు సిద్ధార్థ నాయుడు.. ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెకల్ రామకృష్ణ



**ఆదోని, నవంబర్9, ప్రభాతవార్త** ఆదోని పట్టణంలోని బండిమెట్టలో జరిగిన ఘోర.. అగ్నిప్రమాదం స్థానికులను షాక్‌కు గురిచేసింది.కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఇంటిలో ఉన్న రూ.5.45 లక్షల నగదు, బంగారం, వెండి, బట్టలు, నిత్యావసరాలు, బూడిదగా మారాయి. కుమారుడి పెళ్లి కోసం దాచుకున్న సొమ్ము మంటల్లో బూడిదవడంతో కుటుంబం రోడ్డున పడింది.. విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు సిద్ధార్థ నాయుడు.. ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెకల్ రామకృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందజేశారు వారికి అండగా ఉంటామని తెలిపారు.

